బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి

మెదక్ మున్సిపాలిటీ: మల్లికార్జున్‌గౌడ్‌ను సన్మానించి మెమోంటో అందజేస్తున్న కేటీఆర్



రామాయంపేట: పురపాలిక మాజీ చైర్మన్ జితేందర్‌గౌడ్‌కు కేసీఆర్ చిత్రపటం అందజేసిన కేటీఆర్

తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మెదక్ మున్సిపాలిటీ/ రామాయంపేట, జనవరి 31: బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం ఆత్మీయ సత్కారం నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఘనంగా సన్మానించి, మెమోంటోలు బహూకరించారు. మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్‌ను, రామాయంపేట పురపాలిక మాజీ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించి, పార్టీ ఆధినేత కేసీఆర్ చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు 32మంది ఎంపిక

చేగుంట: రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడలకు మెదక్ బాలికలు

రామాయంపేట: బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్

చేగుంట, జనవరి 31: రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు జిల్లా నుంచి బాలురు, బాలికల విభాగం నుంచి 32 మంది క్రీడాకారులు ఎన్నికైనట్లు జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం గణేశ్ రవి కుమార్, మల్లీశ్వరి శుక్రవారం తెలిపారు. చేగుంటలోని ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 15 బాలబాలికల విభాగంలో జిల్లా నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అత్యుత్తమ కనబరిచిన ఇరు జట్ల నుంచి 32 మందిని ఎంపిక చేశారు. బాలుర విభాగంలో నరేశ్, విట్టు, చైతన్య, రవి, చరణ్ చేగుంట అభిచరణ్, బాలు మెదక్, అఖిల్, హర్షవర్ధన్, స్టాండ్ బైగా చంద్ర రామాయంపేట్, ధీరజ్, శివ నిజాంపేట్, బాలికల విభాగంలో చేగుంటకు చెందిన లాస్య, గాయత్రీ, దేవి, మౌనిక, దివ్య, పవిత్ర, అక్షయ మెదక్ చెందిన సారిభ, సాహితీ, నందిని, నిజాంపేటకు చెందిన అరుణ, సంజనప్రియ ఎంపికయ్యారు. స్టాండ్‌బైగా నిహారిక, వర్షశ్రీ, సాత్విక, మధుప్రియ ఎంపికయ్యారు. ఈ నెల 1, 2, 3 తేదీల్లో మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర రిఫరీలు నవీన్, మహేశ్, మోహన్, పీడీలు ప్రవీణ్, స్తుతి, గీత, సరిత, దిలీప్, చంటి, కొమ్ల సంతోష్, ప్రభాకర్ పాల్గొన్నట్లు తెలిపారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

చిన్నశంకరంపేట, జనవరి 31: క్రీడల్లో గెలుపోటములు సహజమని మాజీ ఎంపీటీసీ లాల్యానాయక్ తెలిపారు. మండలంలోని ఖాజాపూర్ గిరిజన తండాలో వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ శుక్రవారం ఫైనల్‌లో గోపాల్ టీం, విఠల్ టీం పోటీపడ్డాయి. విన్నర్‌గా గోపాల్ టీం నిలిచింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణ, గుంట నరేశ్, తారాచంద్, మోతీలాల్, రమేశ్, శివప్రశాంత్, సుభాష్‌దాస్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

రామాయంపేట, జనవరి 31: చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ప్రతిభను చాటిన విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి అన్నారు. పట్టణంలో మూడు రోజులుగా కొనసాగుతున్న మండల స్థాయి మినిస్టర్ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కబడ్డీ, ఖోఖోలో ప్రథమ స్థానం సాదించారు. విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.

పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి: డీఈవో

- ప్రతి విద్యార్థికి అపార్ ఐడీని నమోదు చేయాలి
- జిల్లా విద్యాధికారి రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ: మొబైల్ వాహనంలో విద్యార్థులకు వివరిస్తున్న డీఈవో రాధాకిషన్, డీఎస్‌వో రాజిరెడ్డి

చేగుంట: చందాయిపేటలో నిర్వహించిన మాక్ పోలింగ్‌లో పాల్గొన్న డీఈవో రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 31: ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి అపార్ ఐడీని నమోదు చేయాలని డీఈవో రాధాకిషన్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థికి ఆటోమెటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్ (అపార్) నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. ఆపార్ నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, వాటికి తగిన పరిష్కారాలు చర్చించారు. సమావేశంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ జ్యోతి, స్టాటిస్టికల్ కో ఆర్డినేటర్ నవీన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఏపీవో రమేశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విజ్ఞానంపై ఆసక్తి పెంచుతున్న కలాం స్ఫూర్తి యాత్ర

కలాం స్ఫూర్తి యాత్ర విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుతున్నదని డీఈవో అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహనతో పాటు పుస్తకాల్లోని జ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అందించడానికి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్'లో భాగంగా మొబైల్ వాహనం మెదక్‌లోని బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్నది. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డితో కలిసి డీఈవో ప్రారంభించారు. విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగలని వారు ఆకాంక్షించారు. రోబోటిక్స్ వాతావరణం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రోన్ల పనితనం, త్రీడీ బొమ్మలు వంటి 16 అంశాలపై మొబైల్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు అందించడం ఉపయోగకరమన్నారు. 600 మంది విద్యార్థులకు మొబైల్ వాహన సీఈవో మధుశాల టీమ్ సభ్యులు వివిధ అంశాల గురించి వివరించారు. ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు సందర్శించి మొబైల్ వాహన నిర్వాహకులను అభినందించారు.

చేగుంటలో..

చేగుంట, జనవరి 31: పదో తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధిచేలా కృషి చేయాలని డీఈవో రాధాకిషన్ తెలిపారు. మండలంలోని చందాయిపేటలో విద్యార్థులు ఏర్పాటు చేసిన మాక్ పోలింగ్‌లో పాల్గొన్నారు. ఓటు హక్కు ప్రముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం మక్కరాజిపేట జడ్పీహెచ్ఎస్‌లో పలు అంశాలను విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈవో నీరజ, హెచ్ఎంలు కిషన్, అమర్‌శేఖర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఉపాధ్యాయులున్నారు.

చేసే పనిలో ఆనందం ఉండాలి

- త్రిదండి చినజీయర్ స్వామి

చేగుంటలో మాట్లాడుతున్న త్రిదండి చినజీయర్ స్వామి

చేగుంట, జనవరి 31: మంనం చేసే పనిలో ఆనందం ఉండాలని, అన్ని జాతుల వారిని రామానుజలు సమానత్వంతో చూశారని త్రిదండి చినజీయర్ స్వామిజీ పేర్కొన్నారు. చేగుంటలోని కల్యాణ వేంకటేశ్వర ఆలయానికి వచ్చి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి వాసుదేవ శర్మ, అర్చక బృందం, వంశపారపర్యులు బచ్చు సుదర్శన్ శేఖర్, శ్రీనివాస్, మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తొడుసూరి నగేశ్, హనుమయ్య భక్తులు పాల్గొన్నారు.

ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

రామాయంపేట, జనవరి 31: ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని త్రిదండి చినజీయర్ స్వామి తెలిపారు. శుక్రవారం రామాయంపేటలోని వేంకటేశ్వర స్వామి పుష్కర వార్షికోత్సవాలకు హాజరయ్యారు. ఆలయంలో గోదా సమేత పద్మావతీ వేంకటేశ్వర స్వామిలను దర్శించుకుని, భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తోట లక్ష్మీపతి, వేద బ్రాహ్మణులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

నిందితుడికి మూడేండ్ల జైలు

మెదక్ అర్బన్, జనవరి 31: జంగం చంద్రలింగం ఒక అమ్మాయిని ఐదు రోజులు నుంచి వెంటపడుతూ బెదరిస్తున్నాడనే నేరం రుజువు కావడంతో శుక్రవారం మెదక్ జిల్లా కోర్టు జడ్జి మూడేండ్ల జైలు శిక్ష విధించారు. ఎస్సీ తెలిపిన వివరాల ప్రకారం.. అమ్మాయి తండ్రి 2021 మార్చిలో రాత్రి సమయం లో ఆ గ్రామంలోని శివాలయం వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్లున్నాడు. అంబేద్కర్ విగ్రహం వద్ద జంగం చంద్రలింగం అతడిని అటకాయించి, అతని కూతురును తన వద్దకు పంపించాలని డిమాండ్ చేశాడు. అతడు నిరాకరించడంతో బూతులు తిడుతూ చితకబాదాడు. దీంతో తమ పరువు మర్యాదలకు భంగం కలిగిస్తున్నాడని, ఆ వ్యక్తిపై రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని పూర్తి సాక్ష్యాధారాలను కోర్టులో నివేదించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద నిందితుడికి మూడేండ్లు జైలుశిక్షతో పాటు రూ.21వేల జరిమానా విధించినట్లు ఎస్సీ తెలిపారు. శిక్ష పడేలా వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్‌కుమార్, లైజనింగ్ అధికారులను ఎస్సీ అభినందించారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన బంజారా నేతలు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న బంజారా నాయకులు

టేక్మాల్, జనవరి 31: టేక్మాల్ మండలానికి చెందిన బంజారా సేవాలాల్ సంఘం నేతలు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును శుక్రవారం హైదరాబాద్ కోకాపేటలోని ఆయన నివాసంలో కలిశారు. ఈనెల 15న సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించేందుకు గాను మద్దతుగా నిలబడాలని హరీశ్‌రావును కోరారు. అనంతరం ఆయనకు వినతి పత్రం అందజేశారు. త్వరలో నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయంపై చర్చించాలని కోరారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ నాయక్ చౌహాన్, టేక్మాల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరప్ప, సిద్దయ్య ఉన్నారు.

పోటీ పరీక్షలతో మేధాశక్తి పెరుగుతుంది

శివ్వంపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ బుచ్చానాయక్

నర్సాపూర్: విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్న ఉపాధ్యాయులు

శివ్వంపేట, జనవరి 31: పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని ఎంఈవో బుచ్చానాయక్ అన్నారు. శివ్వంపేట జడ్పీహెచ్ఎస్‌లో ఈ పరీక్షను ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ప్రథమస్థానంలో శ్రీవేణు, దొంతి పాఠశాల, ద్వితీయస్థానంలో స్రవంతి దొంతి పాఠశాల, తృతీయస్థానంలో హర్షవర్ధన్‌రెడ్డి గోమారం పాఠశాలకు బహుమతులు అందజేశారు.

నర్సాపూర్‌లో

నర్సాపూర్, జనవరి 31: నర్సాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్ (బాలుర)లో ఫారమ్ ఫర్ ఫిజికల్ సైన్స్- తెలంగాణ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ పరీక్ష నిర్వహించారు. మొదటి స్థానంలో మైత్రి, కాగజ్‌మద్దూర్ జడ్పీహెచ్ఎస్, ద్వితీయస్థానంలో భార్గవి జడ్పీహెచ్‌జీఎస్ నర్సాపూర్, తృతీయస్థానంలో సాయికిశోర్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ నర్సాపూర్ విజేతలుగా నిలిచారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, జనవరి 31: విద్యార్థుల మేధాశక్తి పెంపొందించడానికి, శాస్త్రీయ ధృక్పథాన్ని మెరుగుపర్చడానికి పరీక్షలు దోహదపడతాయని ఎంఈవో యాదగిరి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు భౌతిక, రసాయనిక సైన్స్ పరీక్షను నిర్వహించి, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. హెచ్ఎం సాంబయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత

ఎల్వోసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చిలిపిచెడ్, జనవరి 31: పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం అని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. చిలిపిచెడ్‌కు చెందిన కె.మాధవి అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఆమె వైద్యం ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల ఎల్వోసీ చెక్కును ఆమె తండ్రికి ఎమ్మెల్యే హైదరాబాద్‌లోని కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో చిలిపిచెడ్, అంతారం గ్రామ ఉప సర్పంచులు హన్మంత్, నరహరి, పీఏసీఎస్ సభ్యుడు గంగాధర్ ఉన్నారు.

లెక్కల్లో తేడావస్తే సహించేది లేదు: డీఆర్డీవో

ఫీల్డ్ అస్టెంట్లను వివరాలు అడుగుతున్న డీఆర్డీవో

రామాయంపేట, జనవరి 31: ఉపాధి హామీ లెక్కల్లో ఎలాంటి తేడాలు వచ్చినా ఫీల్డ్ అసిస్టెంట్లు కట్టాల్సిందేనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని డీఆర్‌డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల రికార్డులను తనిఖీ చేశారు.కొన్ని గ్రామాల్లో సిబ్బంది ఇష్టారాజ్యంగా రికార్డుల్లో లెక్కలు రాస్తున్నారని, అలా రాస్తే ఊరుకునేది లేదన్నారు. లెక్కల్లో తేడాలొస్తే వారిపై చర్యలతో బాటు కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో షాజులుద్దీన్, విజిలెన్సు అధికారి శ్రీహరి, ఏపీవో శంకర్ ఉన్నారు.

జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

మెదక్ అర్బన్, జనవరి 31: జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 28వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు నిర్వహించరాదని పేర్కొన్నారు.

చెరువులో పడి వ్యక్తి గల్లంతు

నర్సాపూర్, జనవరి 31: చెరువులో పడి ఓ వ్యక్తి గల్లంతైన ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాయారావు చెరువులో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్‌కు చెందిన నూనె రాకేశ్(34) గురువారం రాత్రి స్థానిక రాయారావు చెరువులో ప్రమాదవశాత్తు పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, పోలీసులు చెరువులో గాలించినా ఆచూకీ లభించలేదు. ఫైర్ సిబ్బంది, ఈతగాళ్ల సాయంతో వెతుకుతున్నారు.

అందుబాటులో ఎరువులు

హన్మంత్‌రెడ్డి

మెదక్‌రూరల్, జనవరి 31: సొసైటీలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రుణాలు కూడా అందిస్తున్నామని మెదక్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ హన్మంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సొసైటీలో ఆయన మాట్లాడుతూ మార్కెట్లో కంటే తక్కువ ధరలకే ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిరుపేదలకు దుపట్లు పంపిణీ

చేగుంట, జనవరి 31: చేగుంటలో నిరుపేదలకు జిల్లా వాలీబాల్ ఆసోసియేషన్ అధ్యక్షుడు అయిత పరంజ్యోతి శుక్రవారం దుపట్లు పంపిణీ చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు

రామాయంపేట రూరల్, జనవరి31: ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు మాత్రమే అందుతున్నాయని దామరచెర్వు మాజీ ఉప సర్పంచ్ నీల రాజు ఆరోపించారు. దామరచెర్వు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినా పథకాల్లో కాంగ్రెస్ కార్యకర్తల పేర్లే ఉన్నాయన్నారు. ఈ విషయంలో కలెక్టర్ కల్పించుకుని విచారణ చేపట్టాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్‌రూరల్, జనవరి 31: విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం కలుగుతుందని మెదక్‌ట్రాన్స్ కో ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో కరెంట్ వైర్లు, స్తంభాల మరమ్మతుల కారణంగా మండలంలోని మంబోజిపల్లి, మచవరం, ఎన్ఎస్ఎఫ్ సబ్‌స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరాఫరా నిలిపేయనున్నట్లు పేర్కొన్నారు.

రేపు మల్లన్న లగ్గం

మెదక్‌రూరల్, జనవరి 31: కొయ్యగుట్టపై వెలిసిన మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అర్చకుడు మల్లన్న తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ చేయాలని భారీ ర్యాలీ

టేక్మాల్: అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద నిరసన

టేక్మాల్, జనవరి 31: సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు ఓకే చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నదని జాతీయ ఉపాధ్యక్షుడు యాదగిరి ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ ఈ నెల 7న చేపట్టనున్న వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతుగా టేక్మాల్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు.

పెద్దశంకరంపేటలో డప్పుల ప్రదర్శన ర్యాలీ

పెద్దశంకరంపేట, జనవరి 31: ఈనెల 7న హైదరాబద్‌లో నిర్వహించే లక్ష డప్పుల ప్రదర్శనకు పెద్దశంకరంపేటలో ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో 100 డప్పుల ప్రదర్శన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గయ్య, మండల అధ్యక్షుడు రొమాల సాయిలు, మాణిక్యం, గంగయ్య, బేతయ్య పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం

హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

కౌడిపల్లి, జనవరి 31: మండలంలోని తిమ్మాపూర్‌లో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠకు రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డితో కలిసి తిమ్మాపూర్ గౌడసంఘం ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈనెల 4వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామాగౌడ్, సంఘం సభ్యులు వెంకగౌని అంజాగౌడ్, మొగులాగౌడ్, సారా కిశోర్‌గౌడ్, పిల్లి శేఖులు ఉన్నారు.

పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో మాజీ ఎమ్మెల్యే

సురేశ్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, జనవరి 31: పెద్దశంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నిర్మించిన పోచమ్మ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

పరామర్శ

పెద్దశంకరంపేట మండల రైతుబంధు మాజీ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్ అనారోగ్యానికి గురవడంతో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం ఆయనను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు రమేశ్, లింగయ్య, చాంద్ పాషా తదితరులున్నారు.

గోదావరి జలాలను విడుదల చేయాలి

పంటల సాగుకు గోదావరి జలాలను విడుదల చేయాలని నినాదాలు చేస్తున్న బచ్చురాజ్‌పల్లి రైతులు

నిజాంపేట, జనవరి 31: కొండపోచమ్మ సాగర్ నుంచి రామాయంపేట కెనాల్ ద్వారా గోదావరి జలాలను విడుదల చేయాలని బచ్చురాజ్‌పల్లి గ్రామ రైతులు డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో నిజాంపేట మండలంలోని 19 వేల ఎకరాలకు సాగు నీటిని అందించాలనే లక్ష్యంతో ఈ కెనాల్ నిర్మించారన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృషితో బోలావాణి కుంట, దామర చెరువు నిండి భూగర్భజలాలు పెరిగి బోర్ల నుంచి సరిపడా నీరు రావడంతో పంటలు సమృద్ధిగా పండించామని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీరు రాక, కుంటలు, చెరువు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటాయన్నారు. ప్రస్తుతం పంటలు ఎండిపోయే స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు సత్యం, లింగం, శ్రీనివాస్, భీరయ్య, మల్లయ్య, బి.లింగం, ఎం.లింగం, సత్తయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

ఎన్నికలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ

మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ

శివ్వంపేట, జనవరి 31: స్థానిక సంస్థల ఎన్నికల పదవీకాలం పూర్తై ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తున్నదని ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ ఆరోపించారు. శుక్రవారం ఏదుల్లాపూర్‌లో ఆయన మాట్లాడారు. కేసీఆర్ స్వపరిపాలన దిశగా తండాలను పంచాయతీలుగా చేశారని, సర్పంచ్‌లు లేక అభివృద్ధి కుంటుపడుతున్నదన్నారు. చెత్త తీసుకెళ్లే ట్రాక్టర్లు కూడా మూలకు పడ్డాయన్నారు. ఆయనతో మాజీ సర్పంచ్‌లు రంగీల ఆంజనేయులు, రాజునాయక్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో

మెదక్ డీఎస్పీకి రజత, కాంస్య పతకాలు

మెదక్ అర్బన్, జనవరి 31: రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో భాగంగా కరీంనగర్‌లో జరుగుతున్న తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో బ్యాట్మింటన్ డబుల్స్ విభాగంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ రజత, కాంస్య పతకాలు గెలుచుకున్నట్లు ఎస్పీ ఉదయ్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. మెదక్ డీఎస్పీని ఎస్పీ అభినందనలు తెలిపారు.

బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మద్దెల రాములు (ఫైల్)

కౌడిప